# 102

III

Total No. of Questions - 16
Total No. of Printed Pages - 4

Regd. No. | | | | | | | | | | |

**Part - II**

**TELUGU, Paper - I**

**(Second Language)**

***Time : 3 hours*** ***Max. Marks : 100***

**గమనిక :** ప్రశ్నపత్రం ప్రకారం సమాధానాలను వరుసక్రమంలో రాయాలి.

**I.** ఈ క్రింది పద్యములలో **ఒకదానిని** పాదభంగము లేకుండా పూరించి, ఆ పద్యానికి భావం రాయండి. 1 × 6 = 6

a) సాల ప్రాంశు ......................... ప్రభూతాశ్చర్యు లై రచ్చటన్.

b) విద్యనిగూఢ ......................................... మర్త్యుఁడే?

**II.** ఈ క్రింది ప్రశ్నలలో **ఒకదానికి** 20 పంక్తులలో సమాధానం రాయండి. 1 × 6 = 6

a) ప్రహ్లాదుని విద్యాభ్యాస వృత్తాంతాన్ని వివరించండి.

b) 'ముత్యాలసరాలు' పాఠ్యభాగ సారాంశాన్ని వివరించండి.

**III.** ఈ క్రింది ప్రశ్నలలో **ఒకదానికి** 20 పంక్తులలో సమాధానం రాయండి. 1 × 6 = 6

a) పావురాలు వలలో తగులు కొన్న విధం తెల్పండి?

b) సోమన రచనలు తెలిపి, వాటిని సంక్షిప్తంగా వివరించండి.

**IV.** ఈ క్రింది ప్రశ్నలలో **రెండింటికి** 15 పంక్తులలో సమాధానాలు రాయండి. 2 × 4 = 8

a) శబ్దసందేశం కథలో నాగమణి కుటుంబాన్ని విడిచి జెడ్డా వెళ్ళడానికి గల ఆర్థిక పరిస్థితులను వివరించండి.

b) తల్లి ఆవును అమ్మడంతో రాయుడి మనోవేదనను తెలపండి.

c) పల్లెబడి కథలోని ఉపాధ్యాయుని పాత్రను వివరించండి.

d) దుర్గ మరణం తర్వాత ఆమె కోరిక తీరిన విధం వివరించండి.

**V.** ఈ క్రింది వానిలో **రెండింటికి** సందర్భ సహిత వ్యాఖ్యలు రాయండి. **2 × 3 = 6**

a) తారడవి నుండుట మేలు నిశాచ రాగ్రణీ

b) నిశ్చితార్థంబు వదలరు నిపుణమతులు

c) అడుగుమోపి విందుగుడిచి పొమ్ము

d) సో .:.. కాలానికి వదలకు భరోస

**VI.** ఈ క్రింది ప్రశ్నలలో **రెండింటికి** సంక్షిప్త సమాధానములు రాయండి. (పద్య భాగము) **2 × 3 = 6**

a) కర్ణుని అవమానాన్ని దుర్యోధనుడు ఎట్లు తొలగించాడు.

b) నవవిధ భక్తి మార్గములు తెల్పండి.

c) కార్యసాధకుడి ప్రయత్నాన్ని తెలపండి.

d) నిజాయితీ, నాయకత్వ లక్షణాలను కవి ఏవిధంగా వర్ణించాడు?

**VII.** ఈ క్రింది ప్రశ్నలలో **రెండింటికి** సంక్షిప్త సమాధానములు రాయండి. (గద్య భాగము) **2 × 3 = 6**

a) దుఃఖ భాగు లెవరు?

b) ఆంధ్ర మహిళా సభను గురించి వివరించండి.

c) పులిని ఎదుర్కోవడానికి ఎద్దులను ఉపయోగించి పన్నిన వ్యూహం ఏమిటి?

d) మాతృ భాషాభిమానాన్ని ఎలా చాటుకోవాలో తెల్పండి.

**VIII.** ఈ క్రింది వానిలో **రెండింటికి** సమాధానములు రాయండి. (పాఠ్యాంశకవులు/రచయితలు) **2 × 3 = 6**

a)• పోతన కవితారీతులను సమీక్షించండి.

b) జాషువా రచనలు తెల్పండి.

c) దొణప్ప చేసిన భాషా సేవను పేర్కొనండి.

d) గడియారం వారి సాహిత్య సేవను తెలపండి.

**IX.** ఈ క్రింది లేఖలలో **ఒకదానికి** జవాబు రాయండి. **1 × 5 = 5**

a) మీ క్షేమ సమాచారము, విద్యాభ్యాసాన్ని గూర్చి తల్లిదండ్రులకు లేఖ వ్రాయండి.

b) మీ గ్రామంలో విద్యుత్ కోత నివారణ గూర్చి సంబంధిత అధికారికి లేఖ వ్రాయుము.

X. ఈ క్రింది పదములలో **నాలుగింటిని** విడదీసి, సంధిపేరు, సూత్రము వ్రాయండి. 4 × 3 = 12

a) ప్రవరోపభోగ్య
b) మధువంబువోవునే
c) నిశ్చితార్థంబు
d) మాటలనియెడి
e) ఒడలంజెమ్మట
f) మొలకెత్తు
g) శాల్యోదనం
h) తిమిరౌఘ

XI. ఈ క్రింది పదములలో **నాలుగింటికి** విగ్రహవాక్యాలు వ్రాసి సమాసాల పేర్లు తెలపండి. 4 × 2 = 8

a) అనుక్షణం
b) పొట్టకూడు
c) కోటివిద్యలు
d) కంజాక్షుడు
e) రేయింబవలు
f) విష్ణు సేవామృతము
g) పెక్కు భంగులు
h) దైత్యకుల ముఖ్యుడు

XII. ఈ క్రింది అంశాలలో **ఒకదానిని** గూర్చి సాధారణ వ్యాసం వ్రాయండి. 1 × 5 = 5

a) నైతిక విలువలు
b) దేశభక్తి
c) లలితకళలు

XIII. ఈ క్రింది ఆంగ్ల వాక్యములను తెలుగులోనికి అనువదించండి. 5 × 1 = 5

a) Our college library is on the second floor.
b) Smt. Pratibha Patil was the first woman President of India.
c) The volunteers decorated the flower beautifully.
d) Samanta Bhadra has learnt music for five years.
e) My brother brought ten Telugu books at the bookfair.

XIV. ఈ క్రింది వ్యాసాన్ని చదివి దిగువ ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

సూర్యోపాసన ప్రపంచంలోని చాలా దేశాలలో విభిన్న రూపాలలో జరుగుతూవుంది. నైలునదీ తీరంలోని హీలియా పెలిస్; మరికొన్ని ఇతర ప్రాంతాలలోని దేవాలయాలలో ఈజిప్టు దేశస్థులు 'రా-ఆటోన్' అనే పేరుతో సూర్యుని ఆరాధిస్తారు. లండను సమీపంలోని 'స్టోన్‌హెంజ్' ప్రాంతంలో సూర్యోపాసనా కేంద్రం వుండేది. దక్షిణ అమెరికా, చైనా దేశాల్లో సూర్యదేవాలయ శిథిలాలు కనిపిస్తాయి. జపాన్ చక్రవర్తులు తాము సూర్యుని ప్రతినిధులమని పేర్కొంటారు. పారసీకులు సూర్యారాధకులు. భారతదేశం వేదకాలం నుండి సూర్యారాధన జరుగుతున్నది. ఋగ్వేదంలో సూర్యుడు ఆదిత్య, సవిత్రు, విష్ణు, మిత్ర,

మొ॥లైన పేర్లతో కనిపిస్తాడు. మన దేశంలో ఒరిస్సాలోని కోణార్క్ దేవాలయం సుప్రసిద్ధ సూర్యదేవాలయం. 800 సం॥రాల క్రితం నిర్మించిన ఈ దేవాలయాన్ని వేగంగా వెళుతున్న సప్తాశ్వాలు లాగుతున్నట్లుగా నిర్మించారు. మహాబలిపురంలో కూడా పెక్కు సూర్యుని ఆకృతులు ఉన్నాయి. తిరుపతికి సమీపంలోని గుడిమల్లంలో పరశురామేశ్వరాలయంలో గుఱ్రాలు లేని సూర్య విగ్రహం వుంది.

ప్రశ్నలు : 5 × 1 = 5

a) ఈజిప్టువారు ఏ పేరుతో సూర్యున్ని ఆరాధిస్తారు?

b) తాము సూర్యుని ప్రతినిధులమని ఎవరు అంటారు?

c) ఋగ్వేదంలో సూర్యునికి గల పేర్లు ఏమిటి?

d) ఒరిస్సాలోని ప్రసిద్ధ దేవాలయం ఏది?

e) తిరుపతి సమీపంలోని ఏ ప్రదేశంలో సూర్య విగ్రహం చూడవచ్చు?

XV. ఈ క్రింది వానిలో **ఐదింటికి** ఏకపద/వాక్య సమాధానాలు వ్రాయండి. (పద్యభాగం నుండి) 5 × 1 = 5

a) నన్నయ ఎవరి ఆస్థాన కవి?

b) శుక్రాచార్యుని కుమారుల పేర్లు వ్రాయండి?

c) విష్ణుభక్తి లేనివారు ఎవరితో సమానము?

d) మానవునికి సాటిలేని ధనముగా నిలిచేది ఏది?

e) ముత్యాలసరాలకు శ్రీశ్రీ రాసిన పీఠిక పేరు ఏమిటి?

f) జాషువకు కేంద్రసాహిత్య అకాడమి పురస్కారం లభించిన గ్రంథం ఏది?

g) కొమ్మలకు అండగా వుండేది ఎవరు?

h) గురజాడ మొదటి ఆంగ్ల రచన ఏది?

XVI. ఈ క్రింది వానిలో **ఐదింటికి** ఏకపద/వాక్య సమాధానం వ్రాయండి. 5 × 1 = 5

a) అన్ని యిడుములకు కారణమేమిటి?

b) దుర్గాబాయికి శిక్షణ ఇచ్చిన కాంగ్రెస్ నాయకుడెవరు?

c) తెలుగులో తొలి విజ్ఞాన సర్వస్వంగా ఏగ్రంథాన్ని పరిగణిస్తారు?

d) నారద సింహాచలం ఏ పదం నుండి వచ్చింది?

e) 'దేశభాషలందు తెలుగు లెస్స' అన్న దెవరు?

f) తెలుగు భాషలోకి విరామ చిహ్నాలను ప్రవేశ పెట్టిందెవరు?

g) విపత్కాలమందు విస్మయము ఎవరి లక్షణము?

h) 'దారికి అడ్డంగా పడుకున్నపులి' పాఠం ఏ గ్రంథం లోనిది?